www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 17 మార్చి 2024
5
తిరుపతి

తిరుపతి జిల్లా జేసీగా ధ్యానచంద్ర

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్‌గా శనివారం ధ్యానచంద్ర హెచ్.ఎం జిల్లా కలెక్టరేట్ నందు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎస్డిసి భాస్కర్ నాయుడు, ఆర్డీఓ సూళ్లూరుపేట చంద్రముని పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎ.ఓ నరసింహ రావు, కలెక్టరేట్ సిబ్బంది నూతన జెసి కి శుభాకాంక్షలు తెలిపారు.

సమరానికి 'సై'

18న నోటిఫికేషన్ / మే 13న పోలింగ్

కేంద్రంలో సార్వత్రిక, రాష్ట్రంలో సాధారణ సమరానికి రంగం సిద్ధమయ్యింది. ఎన్నికల కమిషన్ చేతుల్లోకి రాష్ట్రం వెళ్లిపోయింది. షెడ్యూల్‌ను శనివారం ప్రకటించిన నేపథ్యంలో నిబంధనలు అమల్లోకి రానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. మార్చి 18న నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఏప్రిల్ 18నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 25న ముగుస్తుంది. 26న నామినేషన్ల పరిశీలన. అభ్యర్థుల ఉపసంహరణ ఏప్రిల్ 29. పోలింగ్ తేదీ మే 13న. కౌంటింగ్ జూన్ 4. జూన్ 6తో ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. కలెక్టర్లు, ఎస్పీలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి వీడియో సమీక్ష నిర్వహించారు.

వైసిపిలో మెజార్టీ 'సిట్టింగ్'లకే...

కుప్పం, పలమనేరు బీసీలకు

ఐదు రిజర్వుడులో నాలుగు మార్పు

మిగిలిన ఏడు 'రెడ్డి'లకే...

పాతవారికే ఎంపి స్థానాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికలకు అధికార వైసిపి సమాయత్తం అయ్యింది. కడప జిల్లా ఇడుపులపాయ నుంచి ఒకేసారి 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకూ ఒకేసారి అభ్యర్థులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. ఇందులో భాగంతా చిత్తూరు జిల్లాలో ఏడు, తిరుపతి జిల్లాలో ఏడు నియోజకవర్గాలకూ అభ్యర్థులను వెల్లడించారు. అందులో ఏడుగురికి 'రెడ్డి' సామాజికవర్గానికే టిక్కెట్లు ఇచ్చారు. వీరంతా కూడా సిట్టింగ్‌లు, వారసులకే ప్రాధాన్యత ఇచ్చారు. ఐదు రిజర్వుడు స్థానాల్లోనూ నాలిగింటిలో అభ్యర్థులను మార్పు చేశారు. కుప్పం, పలమనేరులో మాత్రమే బీసీలు పరిమితమయ్యారు. ఎంపి స్థానాల్లోనూ 'సిట్టింగ్'లో బరిలో నిలవనున్నారు.

చిత్తూరు జిల్లాలో ఏడు నియోజకవర్గాలున్నాయి. రిజర్వుడు స్థానాలైన పూతపట్టుకు మాజీ ఎంఎల్ఎ డాక్టర్ సునీల్‌కు సీటు కేటాయించారు. జీడీనెల్లూరు నియోజకవర్గంలో డిప్యూటీ సిఎం కళత్తూరు నారాయణస్వామి కుమార్తె కళత్తూరు కృపాలక్ష్మికి అవకాశమిచ్చారు. పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నగరిలో ఆర్‌కె రోజారెడ్డి, చిత్తూరులో విజయానందరెడ్డిలకు సీటు కేటాయించారు. కుప్పంలో ఎంఎల్‌సి భరత్‌కు, పలమనేరులో సిట్టింగ్ వెంకటేగౌడను ప్రకటించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 1978లో జనతా పార్టీ తరపున పీలేరులో పోటీచేసి ఓడిపోయారు. ఆ తరువాత పదిసార్లుగా ఎంఎల్‌ఎగా హ్యాట్రిక్ సాధిస్తూనే ఉన్నారు. చిత్తూరులో సిట్టింగ్ ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాస్‌ను తప్పించి విజయానందరెడ్డికి కొత్తగా అవకాశం ఇచ్చారు. చిత్తూరు ఎంపిగా రెండోసారి ఎన్.రెడ్డెప్పకు అవకాశం ఇచ్చారు. నగిరిలో గ్రూప్ రాజకీయాలు తారాస్థాయికి చేరిన నేపథ్యంలో తిరిగి ఆర్‌కె రోజానే ఇక్కడినుంచి బరిలో నిలవనున్నారు. రాజంపేట ఎంపి అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి బరిలో ఉంటారు. తిరుపతి జిల్లాలో ఏడు నియోజకవర్గాలున్నాయి. సత్యవేడు, గూడూరు, సూళ్లూరుపేట రిజర్వుడు స్థానాలు. సత్యవేడు, గూడూరుల్లో అభ్యర్థులను మార్పు చేశారు. గూడూరులో వరప్రసాద్‌ను, సత్యవేడులో ఆదిమూలంను తప్పించారు. గూడూరులో మేరిగ మురళి, సత్యవేడులో ఎన్.రాజేష్‌కు అవకాశం ఇచ్చారు. సూళ్లూరుపేటలో సిట్టింగ్ కిలివేటి సంజీవయ్యనే బరిలో నిలిపారు. తిరుపతి, చంద్రగిరిలో సిట్టింగ్ ఎంఎల్‌ఎలుగా ఉన్న భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలు వారి వారసులైన భూమన అభినయ్‌రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలకు ఇప్పించుకున్నారు. రెండోసారి శ్రీకాళహస్తి ఎంఎల్ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డికి అవకాశం ఇచ్చారు. వెంకటగిరిలో కొత్తగా మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి తనయుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని బరిలో నిలిపారు. తిరుపతి సిట్టింగ్ ఎంపి మద్దెల గురుమూర్తికే అవకాశం ఇచ్చారు. తొలుత సత్యవేడు అసెంబ్లీ నుంచి పోటీ చేస్తారని ప్రకటించినా, తిరిగి ఎంపిగానే బరిలో నిలవనున్నారు.

ఎం.గురుమూర్తి, తిరుపతి ఎంపి అభ్యర్థిగా

టిడిపి, జనసేన జట్టు రెఢీ

సార్వత్రిక ఎన్నికల బరిలో తిరుపతి జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లోనూ టిడిపి జట్టు ఇప్పటికే రెడీ అయ్యింది. జనసేన, బిజెపి, టిడిపి కూటమి అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించారు. మొత్తం ఏడు నియోజకవర్గాలు ఉండగా పొత్తులో భాగంగా తిరుపతిని జనసేనకు కేటాయించారు. చిత్తూరు సిట్టింగ్ ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు వైసిపికి రాజీనామా చేసి జనసేనలో చేరారు. ఆయనను తిరుపతి జనసేన అభ్యర్థిగా ప్రకటించడంతో తొలుత వివాదాస్పదమైనా, ఆ తరువాత సర్దుకున్నారు. చంద్రగిరి నుంచి పులివర్తి నాని, శ్రీకాళహస్తిలో మాజీ మంత్రి బొజ్జల గోపాలక్రిష్ణారెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డిని ప్రకటించారు. రిజర్వుడు నియోజకవర్గాలైన సూళ్లూరుపేట, గూడూరు, సత్యవేడుల్లో నెలవల విజయశ్రీ, పాశం సునీల్‌కుమార్, ఆదిమూలం కేటాయించారు. సత్యవేడులో వైసిపికి రాజీనామా చేసి వచ్చిన సిట్టింగ్ ఎంఎల్ఎ ఆదిమూలంకు సీటు దక్కింది. వెంకటగిరిలో కొండ్లూరి లక్ష్మిప్రియకు సీటు ఇచ్చారు. తిరుపతి పార్లమెంట్ బిజెపికి కేటాయించడంతో ఇంతవరకూ అభ్యర్థిని ప్రకటించలేదు.

కలిసికట్టుగా వైసిపిని ఓడిస్తాం : ఎస్సీవి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కలిసికట్టుగా అధికార పార్టీ వైసీపీని ఓడిస్తామనీ, కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు అన్నారు. శ్రీకాళహస్తిలో కూటమి అభ్యర్థిగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేరును అధిష్టానం ప్రకటించిన నేపథ్యంలో శనివారం రాజకీయ భవిష్యత్తు కార్యాచరణపై ఓ నిర్ణయానికి రానున్నట్లు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నాయుడు ఓ ప్రకటన చేశారు. ఈ ప్రకటన రాజకీయ వర్గాల్లో దుమారం లేపింది. ఆయన పార్టీ మారతారనీ, టీటీడీ అసంతృప్త నేతలతో కలిసి కాంగ్రెస్ లో చేరుతారన్న చర్చ నడిచింది. అయితే ఎస్సీవీ నాయుడు కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి శనివారం తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవనీ, కూటమి ఎవరికి టిక్కెట్ ఇచ్చినా గెలిపించుకోవలసిన బాధ్యత తమపై ఉందని సంయుక్తంగా తెలియజేశారు.

'ఆరణి'కి స్వాగతం పలికిన పసుపులేటి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు సింగాలగుంటలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని అభివృద్ధి బాట పట్టించాలంటే తనను గెలిపించాలన్నారు. జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ తమ పార్టీ అధినేత ప్రజల బాగు కోసం మాత్రమే కొన్ని మెట్లు తగ్గారన్నారు. ఆరణిని గెలిపించి అరాచక పాలనకు చరమ గీతం పాడతామన్నారు. తమ అధినేత పవన్‌కల్యాణ్ నిర్ణయమే తమకు శిరోధార్యమన్నారు. అధినేత నిర్ణయించిన వ్యక్తిని తిరుపతి నుంచి గెలిపించి కానుకగా ఇస్తామన్నారు. చందు, రాజేష్‌యాదవ్, భాను, క్రిష్ణయ్య, ఆనంద్, కుమార్ పాల్గొన్నారు.

వైసిపి X టిడిపి, జనసేన

తిరుపతిలో భూమన అభినయ్‌రెడ్డి, ఆరణి శ్రీనివాస్

చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, పులివర్తి నాని

శ్రీకాళహస్తిలో బియ్యపు మధుసూదన్‌రెడ్డి, బొజ్జల సుధీర్‌రెడ్డి

వెంకటగిరిలో నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, కొండ్లూరు లక్ష్మీప్రియ

సత్యవేడులో ఎన్.రాజేష్, ఆదిమూలం

గూడూరులో మేరిగ మురళి, పాశం సునీల్‌కుమార్

సూళ్లూరుపేటలో కిలివేటిసంజీవయ్య, నెలవల విజయశ్రీ

ఎన్నికల కోడ్ అమల్లోకి...

- ఎన్నికల షెడ్యూల్ వెలువడిన 24 గంటల్లోగా ప్రభుత్వ ఆస్తులపై అన్ని రకాల వాల్‌రైటింగ్‌లు, పోస్టర్లు, కటౌటట్లు, హోర్డింగ్‌లు,బ్యానర్లు, జెండాలు తొలగించాలి. పబ్లిక్ ఆస్తులు, బహిరంగప్రదేశాలు, బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లు, రైల్వే, రోడ్లు, వంతెనలు, ప్రభుత్వ బస్సులు, విద్యుత్ స్తంభాలు, మున్సిపల్ సమావేశ ప్రదేశాల్లోనూ తొలగించాల్సి ఉంటుంది.
- ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రసార మాధ్యమాల్లో ప్రభుత్వ నిధులతో జారీ చేసే అన్ని రకాల అడ్వర్టైజ్‌మెంట్లను నిలిపివేయాలి. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫొటోలను తొలగించాలి. మంత్రులెవరూ అధికారిక వాహనాలను ఎన్నికల ప్రచారంలో వాడకూడదు. ప్రభుత్వ అతిథిగృహాలను కేటాయించరాదు.
- వాటర్ ట్యాంకులు, అంబులెన్స్‌లపై ఎంపి, ఎంఎల్‌ఎల వంటి ప్రజాప్రతినిధుల ఫొటోలు ఉండరాదు. ప్రభుత్వ భవనాలు, కార్యాలయాల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సహా మంత్రుల ఫొటోలు ఉండరాదు.
- మంత్రులు, అధికారుల మధ్య ఎటువంటి వీడియో సమావేశాలు నిర్వహించరాదు. దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో రాజకీయ ప్రచారం చేయరాదు.
- విద్యుత్, నీటి బిల్లులు, బోర్డింగ్ పాస్‌లు, వ్యాక్సినేషన్ సర్టిఫికేట్లపై ప్రజాప్రతినిధుల ఫొటోలు, సందేశాలు ఉండరాదు.
- ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ముందస్తు అనుమతి లేకుండా వారి హెడ్ క్వార్టర్ విడిచి వెళ్లడానికి వీల్లేదు. ఎన్నికల విధుల్లో సంబంధం ఉన్న అధికారులను, సిబ్బందిని బదిలీ చేయడానికి వీల్లేదు.
- ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఏ రాజకీయ పార్టీకైనా అనుకూలంగా వ్యవహరించినా లేదా ఆయా పార్టీలు నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా, గిఫ్టులు, ఇతర లబ్దిలు పొందినా అలాంటి వారిపై సిసిఎ నిబంధనలు ప్రకారం ఐపిసి సెక్షన్ 171, 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 123, 129, 134, 134 ఎ నిబంధనలు ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటారు.
- ఎక్కడ అభివృద్ధి పనులు అక్కడే ఆపేయాలి. కొత్త పథకాలు, కొత్త ప్రాజెక్టులు చేపట్టకూడదు.

శ్రీవారి దర్శనానికి ఎన్నికల కోడ్

ప్రజాశక్తి - తిరుమల

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయం మేరకు శనివారం నుండి తిరుమలలో వసతి, శ్రీవారి దర్శనానికి సిఫారసు లేఖలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు, వారి కుటుంబ సభ్యులకు నిర్దేశించిన విధివిధానాల మేరకు దర్శనం, వసతి కల్పిస్తారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఏ రకమైన వసతి, దర్శనాలకు సిఫారసు లేఖలు స్వీకరించబడవు. భక్తులు, విఐపిలు సహకరించాలని పేర్కొంది.

అలకలు...అసంతృప్తులు

ప్రజా'దృష్టి'

ప్రజాశక్తి-తిరుపతి సిటి

జిల్లాలో ఎన్నికల సమరం వేడెక్కుతోంది.. ప్రధాన పార్టీల అభ్యర్థుల ఎంపికలు, ఆశావహుల అసంతృప్తులు, అలకలు ఎక్కువయ్యాయి. టిక్కెట్ దక్కని వారికి పార్టీ అధినేతలు పిలుపు, బుజ్జగింపులు, హామీలతో తృప్తిపరిచే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నారు. హామీలు, బుజ్జగింపులు నచ్చనివారు ఇండిపెండెంట్‌గా అయినా పోటీకి సిద్దమంటూ మీడియా ముందే ప్రకటనలు చేస్తుండడం, లోకల్, నాన్‌లోకల్ ప్రస్తావన తెరపైకి తెస్తూ స్థానిక నాయకులు ముక్తకంఠంతో ఐక్యతారాగం తెలుపుతుండడం గమనార్హం.

తిరుపతి జిల్లాలో తిరుపతి పార్లమెంట్ స్థానంతో పాటు చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడురు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ స్థానాల్లో అధికార పార్టీకి చెందిన వ్యక్తులే ఎంఎల్‌ఏలుగా ఉన్నారు. సత్యవేడు ఎంఎల్‌ఏ ఆదిమూలం, గూడూరు ఎంఎల్‌ఏ వరప్రసాద్‌కు సీట్లు నిరాకరించడంతో వారిద్దరూ పార్టీలు మారారు. ఆదిమూలం టిడిపిలో చేరారు, టిడిపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలవనున్నారు. అక్కడ మొదటి నుంచి టిక్కెట్ ఆశిస్తున్న జేడి రాజశేఖర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ తాను బరిలో ఉంటానని, అవసరమైతే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని మీడియా ముందే ప్రకటించారు. గూడురు ఎంఎల్‌ఏ వరప్రసాద్ వైసిపిని కాదని, జనసేన పంచనచేరారు. మరో పక్క జనసేన, టిడిపి, బిజెపి పొత్తుల్లో బాగంగా తిరుపతి పార్లమెంట్ సీటు బిజెపికి అప్పగించారు. తిరుపతి అసెంబ్లీ సీటు పొత్తుల్లో బాగంగా జనసేనకు కేటాయించారు. దీంతో తిరుపతిలో జనసేనాని పవన్‌కల్యాణ్ పోటీలో ఉంటారని మొదటి నుంచి ప్రచారం జరిగింది. చిత్తూరు ఎంఎల్‌ఏ ఆరిణి శ్రీనివాసులు (జంగాలపల్లి)కి అధికార వైసిపి టిక్కెట్ నిరాకరించడంతో అతను జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నాడు. వెనువెంటనే ఆయన్ని తిరుపతి అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో తిరుపతిలో అలకలు అసంతృప్తిలు ఎక్కువయ్యాయి. మొదటి నుంచి టిడిపి టిక్కెట్ ఆశించిన మాజీ ఎంఎల్‌ఏ సుగుణమ్మకు ఎన్నికల పొత్తుల్లో బాగంగా మొండి చెయ్యి దక్కింది. టిడిపి టిక్కెట్ ఆశించిన జెబి శ్రీనివాసులు, వూకా విజయ్‌కుమార్ సైతం మొండిచేయ్యి దిక్కుయింది. వూకా విజయకుమార్ మరో అడుగు ముందుకేసి జనసేన పార్టీలో చేరి, తిరుపతి అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు ప్రయత్నాలు చేశారని గుసగుసలు వినిపించాయి. వీటన్నిటికి చెక్ పెడుతూ స్థానికేతరుడైన ఆరిణి శ్రీనివాసులను తిరుపతి జనసేన అభ్యర్థిగా ప్రకటించడంతో అటు టిడిపి నాయకులు, ఇటు జనసేనకు చెందిన డాక్టరు పసుపులేటి హరిప్రసాద్, కిరణ్‌రాయల్, రాజారెడ్డి, బిజెపి స్థానిక నాయకులు బహిరంగంగానే తమన అసంతృప్తిని వెలగక్కుతూ, మూడు పార్టీలకు చెందిన నాయకులు ఓ హోటల్ సమావేశం నిర్వహించి స్థానికేతురుడిని వ్యతిరేకించాలని నిర్ణయించారు. వెనువెంటనే ఆరణి శ్రీనివాసులు గోబ్యాక్ అంటూ నగరంలో ఫ్లెక్సీలు ప్రత్యక్షం అయ్యాయి. పలు ప్రాంతాల్లో యువతతో కలిసి నిరసనలకు సిద్ధం అయ్యారు. రాత్రికి రాత్రే సీను మారిపోయింది. అటు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ డాక్టరు పసుపులేటి హరిప్రసాద్‌కు, కిరణ్‌రాయల్‌కు ఫోన్ ద్వారా పార్టీ ఆదేశాన్ని దిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడంతో మరుసటి రోజే పార్టీ అభ్యర్ధితో కలిసి ప్రచారానికి సిద్ధమయ్యారు. మరో పక్క టిడిపికి చెందిన మాజీ ఎంఎల్‌ఏకి టిడిపి అధినేత స్వయంగా ఫోన్ చేసి బుజ్జగించి, ప్రోటాకాల్‌తో కూడిన పదవి ఇచ్చేందుకు హామీ ఇవ్వడంతో ఆమె చల్లబడింది. మరో వారం రోజుల్లో అన్ని పార్టీలకు చెందిన అభ్యర్థుల లిస్టు పూర్తికానున్నాయి. ఎవ్వరు బరిలో ఉంటారు, ఎవ్వరు గెలుపుగుర్రాలు ఎక్కుతారు. ఎవ్వరు ఏ పార్టీలో ఉంటారు రాబోవు రోజుల్లో బహిర్గతం అవ్వతాయి. అప్పటి వరకు వేచి చూడడమే ఓటర్ల పని.

రాములవారికి వెండి లక్ష్మి కాసుల హారం వితరణ

రామునికి వెండి లక్ష్మి హారాన్ని అందజేస్తున్న దాతలు

ప్రజాశక్తి రామచంద్రపురం(చంద్రగిరి)

చంద్రగిరి పట్టణంలో ఉన్న శ్రీ రాములవారికి స్థానికులు వెండి లక్ష్మీ కాసుల హారాన్ని బహుకరించారు. శనివారం ఉదయం 2 కేజీల 762 గ్రాములు కలిగిన వెండి లక్ష్మీ హారాన్ని స్థానిక రాముని భక్తులు విరాళాలు సేకరించి తయారు చేయించారు. ఈ వెండి లక్ష్మీ హారము విలువ సుమారు 2 లక్షల 65 వేలు ఉంటుందని దాతలు తెలిపారు. ఈ హారాన్ని మంగళ వాయిద్యాలు, రామ భజన నడుమ ఆలయానికి తీసుకొచ్చి ఆలయ అధికారులకు అందజేశారు. ఆ తర్వాత లక్ష్మీ హారం స్వామి వారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఇన్స్పెక్టర్ముని హరి బాబు, సూపరింటెండెంట్ శ్రీనివాసులు,ఆలయ అర్చకులు శ్రీనివాస బట్టర్, మోహన్ స్వామి, మేళం సిబ్బంది దేశయ్య పాల్గొన్నారు.

ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గజ్జల లక్ష్మి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఎపి మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గజ్జల లక్ష్మిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఇటీవల ఎపి మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పదవికి వాసిరెడ్డి పద్మ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.తిరుమలలో శనివారం ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. కడప టౌన్‌కు చెందిన గజ్జల లక్ష్మిని ప్రభుత్వం నియమించింది. రెండున్నరేళ్ల పాటు మహిళా కమిషన్ సభ్యురాలుగానూ ఉన్నారు.

రోడ్డు పోరంబోకు భూమిలో అక్రమ నిర్మాణం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)మంగళం పరిధిలోని ఉమ్మడి శెట్టిపల్లె పంచాయతీ పరిధిలోని మంగళం గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వేనెంబర్ 76లో 2.62 ఎకరాలు, 77లో 2.33 ఎకరాల రోడ్డు పోరంబోకు భూమిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఎన్నికల సమయం కావడంతో అధికారులు ఎన్నికల విధుల్లో తలమునకలై ఉన్నారు. ఇదే అదునుగా భావించిన కబ్జాదారులు రాత్రికి రాత్రే చిన్నపాటి గది నిర్మాణం పూర్తి చేసి రంగులు కూడా వేసేశారు. కాగా సదరు సర్వే నెంబర్ల భూమి రోడ్డు పోరంబోకుగా రికార్డుల్లో ఉందని సమాచారం. దీనిపై 2006లో అప్పటి ఉమ్మడి చిత్తూరు జిల్లా తిరుపతి రెవెన్యూ డివిజన్ ఆర్డిఓగా బాధ్యతలు నిర్వర్తించిన బాబయ్య గెజిట్ 138/2006 విడుదల చేసినట్టుగా తెలుస్తోంది.

మహిళా వర్సిటీలో ఘనంగా నేషనల్ టెక్ ఫెస్ట్

ప్రజాశక్తి - క్యాంపస్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ వారు నిర్వహించిన సదర్శ 2కె 24 టెక్ ఫెస్ట్ ఘనంగా ముగిసింది. విద్యార్థులు టెక్ ఈవెంట్స్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజిని, డైరెక్టర్ ఆఫ్ ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ పి.ఉష, డైరెక్టర్ ప్రొఫెసర్ పి.మల్లికార్జున, కో-ఆర్డినేటర్ బి మాధవి, కన్వీనర్ టీ.లక్ష్మీ ప్రశాంతి, కో-కన్వీనర్ ఎన్.విష్ణు ప్రియ చౌదరి, స్టూడెంట్ కన్వీనర్ అమత తేజస్విని, స్టూడెంట్ కొ-కన్వీనర్ రాజీ పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణలో అగ్రగామి ఆయుర్వేదం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్ 3 కుంట్రపాకంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా శనివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం జరిగింది. ఆయుర్వేద ఆస్పత్రి పంచకర్మ స్పెషలిస్టు రవి, క్షారసూత్రా స్పెషలిస్టు డాక్టర్ శ్రీ జ్యోస్న ఆయుర్వేదంపై అవగాహన కల్పించి, ఉచిత మందుల పంపిణీతో పాటు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఆయుర్వేదం జీవనశైలి సహజమైన రోగ నిరోధక శక్తిని పెంచడంపై దృష్టి పెడుతుందన్నారు. సరైన నిద్ర వ్యాధులలో సగం నయం చేస్తుందని, మనిషికి ఆహారం ఎంత ముఖ్యమో, అతినంత నిద్ర అంతే ముఖ్యమన్నారు. ఆరోగ్యవంతుడు రోజుకు కనీసం ఆరు గంటలు నిద్ర పోవాలన్నారు. ప్రోగ్రం అధికారిణి నీరజ, సర్పంచి శుభా పద్మనాభం రెడ్డిపాల్గన్నారు.

ప్రభుత్వ భూముల కబ్జాను అరికట్టండి : సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

మంగళం పరిధిలోని రామచంద్ర నగర్ తెలుగు గంగ ఫిల్టర్ హౌస్ మధ్యలో ఉన్నటువంటి రెండు ఎకరాల తుడా ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమార్కులు ఆక్రమిస్తున్నట్టు, కబ్జాకు పాల్పడుతున్నట్టు కథనాలు వస్తున్నాయని, దీన్ని రక్షించాలని తుడ వీసికి సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం, నాయకులు కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మంగళం ప్రాంతంలో ప్రభుత్వ భూమి కనబడితే చాలు యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారన్నారు. దాదాపు 25 కోట్ల పైచిలుకు విలువ గల రెండు ఎకరాల భూమిని గుట్టు చప్పుడు కాకుండా ఎన్నికల కోడ్ అడ్డు పెట్టుకుని నిర్మాణాలు చేపడుతున్నా రెవెన్యూ, తుడా అధికారులు స్పందించకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. తుడా రెవెన్యూ భూమి అని బోర్డు నాటాలని, భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

దళిత గిరిజనులపై ఫారెస్ట్, పోలీసుల దౌర్జన్యం ఆపాలి

ప్రజాశక్తి - వెంకటగిరి రూరల్

దళిత గిరిజనులపై ఫారెస్టు, పోలీసుల దౌర్జన్యం ఆపాలని సిపిఎం నాయకులు వడ్డిపల్లి చెంగయ్య విజ్ఞప్తి చేశారు. దళిత గిరిజనులకు 2 ఎకరాల చొప్పున భూపంపిణీ చేసి, వారు రెండు పూటలా అన్నం తినేందుకు అధికారులు సహకరించాల్న్నారు. శనివారం పెట్లూరు గ్రామ భూసాధన పోరాట కమిటి ఆధ్వర్యంలో సర్వే నంబర్ 12(1)లో ఉన్న 519 ఎకరాల మేత పోరంబోకు ప్రభుత్వ భూమిని దళిత గిరిజన పేదలు ఆక్రమించుకుని చెట్టు పుట్ట కొట్టి సాగుకు సిద్ధం చేశారు. అయితే పొలం పనులు చేసుకుంటున్న దళిత గిరిజన పేదలపై పోలీసులు, ఫారెస్టు అధికారులు దౌర్జన్యం చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ఫారెస్టు వారు దళిత గిరిజన పేదలను అడుగడుగునా అడ్డుకుంటూ ఉన్నారన్నారు. సర్వే నంబర్ 12(1) రిజర్వు ఫారెస్టు అని ఫారెస్టు వారు అడ్డుకుంటున్నారని, అయితే అది రిజర్వు ఫారెస్టు అయితే ఇదే సర్వే నంబర్‌లో జగనన్న కాలనీ ఎలా నిర్మించాలని, ఎలా పట్టాలిచ్చారని ప్రశ్నించారు. దళిత గిరిజనులపై దౌర్జన్యానికి దిగిన పోలీసు, ఫారెస్టు, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పేదలకు భూములు పంచాలని డిమాండ్‌చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోపాలయ్య, రమణయ్య, గురవయ్య, కోటేశ్వరరావు, వెంకట రమణయ్య, రేణుక పాల్గొన్నారు.

పోలీసులతో పేదల వాగ్వాదం

ఘనంగా కెశ్విన్ మోటార్స్ గ్రూప్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రముఖ ఆటోమొబైల్స్ సంస్థ కెశ్విన్ గ్రూప్ 2వ వార్షికోత్సవ వేడుకలను తిరుపతి రూరల్ మండలం తనపల్లి క్రాస్ లో ఉన్న పిఎల్ ఆర్ గ్రాండ్ కల్యాణ మండపంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సంస్థ ఎండి ఉదయకుమార్ రెడ్డి, సీఈఓ వెంకట్, జీఎం విమల్ సిబ్బంది సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ 2వ వార్షికోత్సవం పురస్కరించుకుని టివిఎస్, ఎంజి కార్లు కొనుగోలుపై వినియోగదారులకు రాయితీ ఇస్తామన్నారు. అలానే తమ షోరూంలు రాయలసీమలోని తిరుపతి, నెల్లూరు, కడప, అనంతపూర్, కర్నూల్ జిల్లాలలో ఉన్నాయన్నారు. వార్షికోత్సవం సందర్భంగా సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. షోరూమ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహక సర్టిఫికెట్లు జ్ఞాపికలు అందజేశారు. తమ సంస్థలో ఇప్పటికే 350 మంది ఉద్యోగులు ఉన్నారని, రానున్న ఏడాదికి 500 మంది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ అధినేత ఆర్.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

లోక్ అదాలత్ తీర్పు 'సుప్రీం'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

లోక్ అదాలత్ తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. స్థానిక కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ లోక్ అదాలతో ఇచ్చే తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానమన్నారు. దీనికి తిరిగి అప్పీల్ లేదని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షి దారులు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే కోర్ట్ పరిధిలో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల రాజీపడని క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, లేబర్ కేసులు, సివిల్ కేసులు, కోర్టు వరకు వెళ్లని రాజీ పడదగిన తగాదాలు లోక్ అదాలత్ తో పరిష్కరించుకోవచ్చని అన్నారు. సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి, ఇంచార్జి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ సత్య కాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాలువపై గోతిని పూడ్చండి..

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని రవాణా శాఖ కార్యాలయం కూడలిని ఆనుకుని ఉన్న మార్గం ప్రారంభంలో కాలువకు పెద్ద గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో రోజుకు వందల సంఖ్యలో వాహనాలు మంగళం క్వార్టర్స్, సప్తగిరి కాలనీ, నారా చంద్రబాబు నాయుడు కాలని, రణధీరపురం గ్రామ పంచాయతీ (బిటిఆర్ కాలనీ)కి రాకపోకలు సాగిస్తుంటాయి. కాలువపై ఏర్పడిన గోతిపై ఏదైనా వాహనం వెళితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు వెంటనే స్పందించి కాలుపై ఏర్పడ్డ గోతికి మరమ్మతులు చేసి ప్రమాదాలను నివారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

ప్రజాశక్తి- రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని ఆషా స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు నూట ఇరవై మూడవ జయంతి సందర్భంగా శనివారం ఆషా అధ్యక్షుడు జూలియన్ రాజు, మండల కో ఆప్షన్ సభ్యులు హసన్ సాహెబ్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ కోస ప్రాణాలర్పించిన మహనీయులు పొట్టిశ్రీరాములు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, షరీఫ్ పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -దొరవారిసత్రం: రానున్న ఎన్నికలలో సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా నెలవల విజయశ్రీని అధిష్టానం నిర్ణయించడంతో శనివారం దొరవారిసత్రం మండల పరిధిలోని తుంగమడుగు, బూదురు,తనియాలి, మొదలగు గ్రామాలలో మొదటి రోజు దొరవారిసత్రం మండలటిడిపి అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి విజయశ్రీ మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టోను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, మండల టిడిపి యువ నాయకుడు సంచి విజయ్ బూదురు, సర్పంచి చంగయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోను జకరయ్య, మాజీ జడ్పిటిసి ఇట్లగుంట రత్నయ్య, మాజీ ఎంపీటీసీ ఉదయ్, జిల్లా నాయకులు దార్ల రాజేంద్ర, నాయకులు సుధాకర్ రెడ్డి, మహిళ నాయకులు ప్రమీల, సుజాత, భవాని, కన్నెమ్మ పాల్గొన్నారు.

వెంకటగిరి రూరల్: ఎన్నికల కోడ్ తో ఈ రాష్ట్రానికి దీపావళి పండుగ వచ్చిందని, గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధి లేకుండా కక్ష సాధింపు పాలనకు ముగింపు పలికిందని శనివారం మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శనివారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుగుండ్ల సాయి లక్ష్మి ప్రియ, కె వి కె ప్రసాద్, పులుకుల రాజేశ్వరరావు, బీరం రాజేశ్వరరావు, గంగాధరం, మంకు ఆనంద్ పాల్గొన్నారు.

టెన్తు విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

ప్రజాశక్తి -కేవిబిపురం: కెవిబి పురం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వీడ్కోలు సమావేశం శనివారం జరుపుకున్నారు. విద్యార్థినివిద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, కొవ్వొత్తులతో ఓంకార ప్రతిమ ముందు జ్యోతిని వెలిగించి పూజలు చేశారు. ఉపాధ్యాయుల నుండి దీవెనలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ మార్చి 18 వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోవర్ధన్ రెడ్డికి డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని వాణిజ్య శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థి వి గోవర్ధన్ రెడ్డికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఎం దామ్లా నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్ విభాగపు ప్రొఫెసర్ డా. పీ.వీ. నర్సయ్య మార్గదర్శకత్వంలో "మేనేజ్మెంట్ ఆఫ్ వర్కింగ్ క్యాపిటల్ ఇన్ సెలెక్ట్ సిమెంట్ కంపెనీస్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్" అనే అంశంపైన పరిశోధనా గ్రంథాన్ని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంకు సమర్పించినట్లు తెలిపారు. పరిశోధనా సమయంలో పలు జాతీయ సెమినార్లలో పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పణలు చేశారు. పలు పరిశోధనా పత్రాలను జాతీయ, అంతర్జాతీయ పత్రికలలో ప్రచురించారు. వి. గోవర్ధన్ రెడ్డికి డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధ కులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీలో విద్యుత్ సబ్ స్టేషన్ను తుడా ఛైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడంతో పాటు జగనన్న కాలనీల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు చొరవ తీసుకున్నారని తెలిపారు. ప్రజలు కోసం నిరంతరం పరితపించే ప్రభుత్వాన్ని, సీఎం జగన్మోహన్ రెడ్డిని తిరిగి ఎన్నుకొని సంక్షేమాన్ని, అభివృద్ధిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, సర్పంచ్ మల్లం దీపికా రెడ్డి, పార్టీ చంద్రగిరి డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ నాగరాజు పాల్గొన్నారు.

వాగ్దానాలకు మోసపోవద్దు: వైసిపి

ప్రజాశక్తి -కోట : రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం టీడీపీ, జనసేన, బీజేపీ లు లేనిపోని ఇచ్చే వాగ్దానాలను ప్రజలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే, గూడూరు వైసీపీ అభ్యర్థి మేరిగ మురళి అన్నారు. శనివారం కోట మండలంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో వైఎస్ఆర్ క్రాంతి పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నయ్య ఆధ్వర్యంలో వైఎస్ ఆర్ చేయూతను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మేరిగ మురళి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చెందోడు వైసిపి యువ నాయకులు పిల్లిమారు ప్రసాద్ రెడ్డి,దేవా రెడ్డి నాగూర్ రెడ్డి, దువ్వూరు మధుసూదన్ రెడ్డి, షేక్ మొబిన్ బాషా, యలమల్లి మధుసూదన్ రెడ్డి,శ్రీరామ్ గురుస్వామి,నరమాల రమణ య్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వెలుగు,వైయస్సార్ కాంతి పథకం సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని సార్వత్రిక ఎన్నికల నిబంధనల ప్రకారం శనివారం సాయంకాలం బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో సీఐ శ్రీహరి ఎస్ఐ వెంకట నరసింహ ఆధ్వర్యంలో 70 మంది కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ నిర్వహణలో భాగంగా రాబోవు ఎన్నికల నిమిత్తం ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నగదు తరలింపు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా కేంద్ర బలగాలు మండలంలో మోహరించినట్లు. ఈ కేంద్ర బలగాలు మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు నిర్వహిస్తామని తెలిపారు. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి ప్రగతి మహిళా మండలి ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ తిరుపతి చాప్టర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు, మహిళా ఉపాధ్యాయులకు శనివారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నేతలు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. మహిళలు అధ్యాపకులుగా రాణించడం రాష్ట్రానికి దేశానికి దేశ పురోగతికి ఎంతో శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య భూమన సుగుణమ్మ, ఆచార్య కోలా మంజుల, డాక్టర్ త్రివేణి, ఆచార్య లక్ష్మమ్మ, ఆచార్య కట్టమంచి సుజాతమ్మ అధ్యాపకులు పాల్గొన్నారు.

అంతా కల్తీ!

- కాల్షియం కార్బైడ్ రసాయనం పిచికారీ
- ఒక్క రోజులోనే మగ్గిపోతున్న పండ్లు
- టమోటాలకూ అదే పిచికారీ
- వెంటాడుతున్న అనారోగ్యం

ప్రజాశక్తి -బాలాయపల్లి: ' ఏమి తింటున్నాం...ఎలా బతుకుతున్నాం..ఏదో తింటున్నాం లే.. ఎలాగో బతుకుతున్నాం లే..' అని మనిషి పరిస్థితి మారిపోయింది. ఒకప్పుడు మనిషి వందేళ్లు బతికేవాడు.. నేడు 60 ఏళ్లకే హరీమంటున్నాడు.. కారణం తినే ఆహారమే నాడు పండించేవారు.. తినేవారు మరి నేడు పండుతున్నాయ్.. తింటున్నాం.. అదే తేడా పండు తింటే ఆరోగ్యం వస్తుందనేది పెద్దల భానవ.. అది అప్పుడు.. నేడు పండు తింటే అనారోగ్యమే వస్తోందని భయపడాల్సి వస్తోంది..పండ్లను తింటున్నామంటే మెల్లమెల్లగా మన ఆరోగ్యాన్నే హరించేస్తోంది.. చివరికి ఆసుపత్రి పాలు చేసేస్తోంది. దీనికి కారణంగా పండ్లను చెట్లలోనే పండనీయకుండా కృత్రిమంగా కార్బైడ్ సాయంతో పండ్లను మగ్గబెడుతున్నారు. దీంతో అసలు పండు ఏదో.. కృత్రిమ పండు ఏదో తెలియక తిని అనారోగ్యం పాలు కావాల్సి వస్తోంది.

అంతా కల్తీయే

ఒకప్పట్లో మామిడి పండ్లను మగ్గబెట్టే రసాయనాలను స్ప్రే చేసే వారు.. నేడు అదీ ఇదీ అని లేదు.. అరటి పండ్ల నుంచి రోజువారి కూరగాయల్లో వినియోగించే టమాటాల వరకూ అంతా కల్తీయే..పండు కావాలంటే స్ప్రే చేసేయాల్సిందే.. మనదేం పోయింది.. పోయేది అవతలి వాడే కదా..ఆ నిర్లక్ష్యమే మనిషి ఆరోగ్యాన్ని హరించే స్తోంది.. ఆయువుని తగ్గించేస్తోంది. ఇక టమాటా సైజు తగ్గిపోయింది. చిన్న చిన్న సైజు టమాటాలు వచ్చేస్తున్నాయి. ఎర్రగా పండిపోయి ఉన్నాయి కదా అని మనం కొనేస్తున్నాం ..తినేస్తున్నాం.. అవి పక్వానికి వచ్చినవా.. లేదా..?' అని ఆలోచించడం లేదు.. అవి కూడా పక్వానికి రావడంలేదు. తీసుకొచ్చి అమ్మేస్తున్నారు. అదెలాగంటే.. దానికే అదే రూటు స్ప్రే చేస్తున్నారు. తెల్లారేసరికి మగ్గబెట్టేస్తున్నారు. నిగనిగలాడుతుంటే మార్కెట్కు తరలించేస్తున్నారు. అవే కొంటున్నాం. తింటున్నాం.. తెలిసి తెలిసి విషం తినడం కంటే మానేయడమే మంచిదనేది చాలా మంది వాదన.

పండ్లు త్వరగా పక్వానికి వచ్చేలా...

పండ్లు పక్వానికి రావడానికి వ్యాపారులు పండ్లపై చేసే స్ప్రేలే కారణమని అందరికీ తెలుసు. కాని ఏమి చేయలేని పరిస్థితి. వ్యాపారులు తమ వ్యాపారానికి అనువుగా ఉండేందుకు తెచ్చిన సరుకును సకాలంలో అమ్ముకునేందుకు కృత్రిమంగా పక్వానికి రావాల్సిన పండ్లపై కాల్షియం కార్బైడ్ స్ప్రే చేస్తున్నారు. దీనివల్ల కలిగే దుష్ప్రభావం అంతా ఇంతా కాదు. ఒక్కోసారి ప్రాణాలనే హరించేస్తుంది. కేవలం పంట పొలాల్లో పురుగుల నాశనానికి వినియోగించాల్సిన మందును తెచ్చి నూటికి 90 శాతం మంది వ్యాపారులు పండ్లపై స్ప్రే చేస్తున్నారు. పండ్లతో ఆరోగ్యం తెచ్చుకుంటున్నామని భావించే ఎందరో వారికి తెలియకుండా అనారోగ్యాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా అరటి పండ్లు, మామిడి, బొప్పాయి, సపోట, ఖర్జూరం, పుచ్చకాయ, అరటి తదితర పండ్లతో పాటు టమాటాలు కూడా పక్వానికి వచ్చేందుకు కాల్షియం కార్బైడ్ను వినియోగిస్తున్నారు.

రోగులకు పండ్లు తీసుకెళితే

సాధారణంగా మంచాన పడ్డ వ్యక్తిని పలకరించేందుకు పండ్లు తీసుకెళుతుంటాం.. అవి తిన్న రోగి త్వరగా కోలుకోవాలని కోరుకుంటాం.. మనం కోరుకోవడం తప్పు కాదు కానీ.. అయితే రోగి కోలు కుంటూ మరో రోగానికి గురవుతున్నాడు. ఎందు కంటే అసలే రోగికి రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. మన తీసుకెళ్లే పండ్లు తింటే.. విషం తిన్నట్టే.. దీంతో కోలుకోవడం కాదు కదా.. మరో రోగానికి గురయ్యే ప్రమాదం ఉంది.

చట్టాలు ఎక్కడ?

పండ్లను మగ్గించే కాల్షియం కార్బైడ్ రసాయ నాన్ని వినియోగించడం లేదా కలిగి ఉండడం నేరం. పీఎఫ్ఏ నిబంధనలు 1995 ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ (ప్రొహిబిషన్ రెస్ట్రిక్షన్స్ ఆన్ సేల్స్) రెగ్యులైజేషన్ 2011 కింద నిషేధించారు. సెక్షన్ 50 ప్రకారం స్వాభావికం లేదా నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయించడం నేరంగా పరిగణిస్తారు. సెక్షన్ 59 ప్రకారం ఆహారం విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే ఆరు నెలల జైలు శిక్ష విధించవచ్చు. నిబంధనల ఉల్లంఘన ద్వారా వినియోగదారుడికి బాధ కలిగిస్తే ఏడాది జైలు, రూ.3 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. వినియోగదారుడు అపాయకరమైన స్థితికి చేరు కుంటే ఆరేళ్ల జైలు శిక్ష, రూ. 5 లక్షల జరిమానా విధించవచ్చు. మరణం సంభవిస్తే ఏడేళ్ల జైలు, రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతారు. అమలు చేయడంలో వెనకాడతారు. ఆహార, ఆరోగ్యశాఖ నిబంధనలు మీరితే శిక్షించే చట్టాలున్నా అధికారులు ఎలాంటి చర్యలూ చేపట్టడంలేదు.

మహిళా వర్సిటీలో ముగిసిన జాతీయ సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని సంగీతం, నృత్యం, లలిత కళల విభాగం, కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం న్యూఢిల్లీ వారి సహకారంతో చేపట్టిన రెండు రోజుల జాతీయ సదస్సు శనివారం ముగిసింది. సుమారు 32 పత్రాలు సమర్పణ చేశారు. వివిధ విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన ప్రొఫెసర్లు, లెక్చరర్స్, పరిశోధకులు విద్యార్థులు , ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర ,తెలంగాణ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఈ పత్రాలను ఎంతో చక్కగా సమర్పించారు. ముఖ్య అతిథిగా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య జి ఎస్ ఆర్ కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజనీ పాల్గొన్నారు. ఇలాంటి సదస్సులు సంస్కృతానికి సంగీతంతో అవినాభావ సంబంధం గురించి అందులో ఉండేటువంటి వివిధ కోణాలలో పరిశోధనా దృష్టితో జరగాలని ఇటువంటి సదస్సులు ఇంకా జరగాలని ఆకాంక్షించారు. ముగింపు కార్యక్రమంలో కన్వీనర్ ఆచార్య శైలేశ్వరి, డాక్టర్ యు. హిమబిందు పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో ఈ సదస్సు ఎంతో ఉపయోగకరమని వైస్ ఛాన్సలర్ ఆచార్య భారతి, రిజిస్ట్రార్ ఆచార్య రజనీ తెలిపారు. ప్రముఖ వీణా విద్వాంసురాలు ఆచార్య సరస్వతి వాసుదేవ్, ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు.

నేటి నుండి కీలక వ్యక్తులు పోలీసులే: డిఎస్పి

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: ఎలక్షన్ కోడ్ నిబంధనలు ఈరోజు మధ్యాహ్నం 3 నుంచి అమలు లోకి వచ్చిందని ఇక పోలీసులే కీలక వ్యక్తులని డిఎస్పి ఉమామహేశ్వర్రెడ్డి అన్నారు. నేటి నుంచి 'మీరు, మీ కుటుంబ సభ్యులు ఏ వాహనం (బైక్, ఆటో, కార్, బస్, ట్రైన్ లో ప్రయాణిస్తున్నా వారి వద్ద 50వేలు అంతకంటే ఎక్కువగా క్యారీ చెయ్యొద్దని, ఒకవేళ వ్యక్తిగతంగా క్యారీ చేయాల్సి వస్తే తప్పకుండా ఆ నగదుకు సంబంధించిన ప్రూఫ్స్ తో మాత్రమే ప్రయాణం చెయ్యాలని సూచించారు. ఎన్నికల పార్టీలకు సంబంధించిన స్టిక్కర్లు తీసివేయాలని ఎలక్షన్ ప్రచారాలలో ఎక్కడ పాల్గొనకూడదు' అని సూచించారు. వాట్సాప్ గ్రూపులలో ఎన్నికల పార్టీలకు సంబంధించిన పోస్టులు పెట్టొద్దన్నారు. వాహనాల తనిఖీలో కరెక్ట్ ప్రూఫ్స్ చూపించకుంటే పోలీసు వారు, ఇంకా ఎన్నికల విధుల్లో ఉన్న పలు శాఖల అధికారులు నగదును సీజ్ చేస్తారని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసులో ఐపీసి సెక్షన్ 171,123 ప్రకారం, ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం 134,134 ఏం ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలను పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ రవిశంకర్ రెడ్డి కోరారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఇప్పటికీ ఓటర్లగా చేరచ్చని, ప్రతి ఒక్కరూ ఓటు అవకాశం వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్ అమలుపై శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గిన కేంద్రాలపై దృష్టి పెట్టి పోలింగ్ శాతం పెరిగేలా చర్యలు చేపడతామని ఆర్డిఓ తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడంతో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ రవిశంకర్ రెడ్డి ఎన్నికల నిబంధనలపై దృష్టి సారించారు. తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయ అధికారులకు తమ తమ పరిధిలో ఎన్నికల నిబంధనలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తొలుత ఎన్నికల నిబ్బందులు కనుగొనగా చర్యలకు ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన దృష్ట్యా నిబంధనలను పాటించాలని కోరారు. అనుమతులు లేకుండా బ్యానర్లు కట్టడం ర్యాలీలు నిర్వహించడం తదితర చర్యలు చేయవద్దని ఖచ్చితంగా అనుమతులు తీసుకొని తమ కార్యకలాపాలు నిర్వహించుకోవాలని సూచించారు.

సత్యవేడు: రానున్న సార్వత్రిక ఎన్నికల సంబంధించి ఓటర్లను ప్రలోభలకు గురి చేస్తే ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్టే అవుతుందని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం ఎన్నికల అధికారి నరసింహులు స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఆమలకు సంబంధించి స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అసిస్టెంట్ రెవెన్యూ అధికారి, తహసిల్దారు రామాంజనేయులు ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పక్ష నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై వీరాంజనేయులు, బిజెపి మండలాధ్యక్షుడు మునిప్రతాప్, వైసిపి నాయకుడు శ్యాంప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు నాగలాపురం శేషాద్రి,ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యం

బీసీవై అధ్యక్షులు రామచంద్ర యాదవ్

ప్రజాశక్తి- రేణిగుంట: రాష్ట్రంలోని బహుజనులు రాజ్యాధికారమే లక్ష్యమని బీసీవై జాతీయ అధ్యక్షుడు బొడే రామచంద్ర యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని రాజమాత కళ్యాణమండపంలో భావితరాల ధర్మ పోరాట సభ నిర్వహించారు. భారీ ర్యాలీగా బొడే రామచంద్ర యాదవ్ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్రరాష్ట్రం అవతరించింది. ఆయన స్ఫూర్తితో ముందుకు వెళతానన్నారు. రాష్ట్రంలో రైతాంగం సర్వనాశనం అయ్యిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ లోని వనరులు, అడవులు ఖనిజ సంపదను దోచేశారన్నారు. పేద ప్రజలకు పథకాలు పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారని వేంకటేశ్వరస్వామి సంపదను మింగేస్తున్నారని మండిపడ్డారు. కొత్త పరిశ్రమలురాక ఉన్న పరిశ్రమలను వదిలి వెళ్లేలా చేస్తున్నారన్నారు. టీడీపీ , వైసిపిలు 10లక్షల కోట్ల రూపాయాలు దోచేశాని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు కోసం తమను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ తిరుపతి నియోజకవర్గం అభ్యర్థి కృష్ణవేణి యాదవ్, బీసీవై నాయకులు రమేష్ బాబు, సాంబయ్య, శ్రీనివాసులు, రమణయ్య యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి వితరణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలంలోని తడుకు ఆర్ఎస్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రవి రెడ్డి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి, రైటింగ్ ప్యాడ్స్, జామెంట్రీ బాక్స్లు, పెన్సిళ్లు, రబ్బర్లు, పెన్నులు, వివిధ రకాల వస్తువులను జీవనజ్యోతి సొసైటీ సంస్థ అధ్యక్షులు కట్టమంచి చిన్నబ్బ సౌజన్యంతో శనివారం ఉచితంగా పంపిణీ చేశారు. జీవనజ్యోతి సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ చిన్నప్పటినుంచి పిల్లలు క్రమశిక్షణలో ఉండి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఉపాధ్యక్షులు వీఎం వడివేలు, ఎస్వీపురం తెలుగు ఉపాధ్యాయులు ఏపీ రంగయ్య, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగలాపురం: మండలంలోని ఎస్ఎస్పురం ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు తిరుపతికి చెందిన ఎన్ఆర్ఐ యస్వంత్ కుమార్ తండ్రి హరికృష్ణమ నాయుడు 40 మంది విద్యార్థులకు ప్యాడ్లు, జామెంట్రీ బాక్స్లు, పెన్నులు, లాంగ్ స్కేల్, పెన్సిల్స్ అందించారు. వీరికి ఇన్చార్జి హెచ్ఎం చెన్నకేశవులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ రఘురామయ్య, యువ నాయకుడు ఉదయ్ కుమార్ దాతలను దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాతలను హరి కృష్ణమ నాయుడు, యశ్వంత్ కుమార్, సుబ్రహ్మణ్యం, ఇంజనీరు అసిస్టెంట్ విష్ణు ప్రియ, వెల్ఫేర్ అసిస్టెంట్ గిరి బాబు, ఉపాధ్యాయులు భూపాల్, వెంకటేశ్వర్లు, కంచి శ్రీదేవి బాబు, చంద్రిక, చిరంజీవి, కమ్మర శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

తొట్టంబేడు: ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. తొట్టంబేడు మండలంలోని లింగమనాయుడుపల్లె, గుండేలిగుంట, చియ్యవరం, పిల్లమేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న వందలాది మంది విద్యార్థులకు ఈయన పరీక్ష సామాగ్రి అందించారు. వారు దయనేడు యువతకు క్రికెట్ కిట్, చిట్టత్తూరు యువతకు వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ రాజేష్, సురేష్, రఘు,రాము, దయ, రవి, గోపి, ప్రతాప్, సుమన్, లితేష్, శ్రావణ్, బుజ్జయ్య, పరంధామ, మనోజ్, సుమన్, రూపేష్ పాల్గొన్నారు.

టిడిపి తీర్థం పుచ్చుకున్న శోభన్ బాబునాయుడు



టిడిపిలో చేరిన వైసిపి నాయకుడు శోభన్‌బాబునాయుడు

ప్రజాశక్తి- తొట్టంబేడు: తొట్టంబేడు మండలం తాటిపర్తి ఎంపీటీసీ చెంచులక్ష్మి, ఆమె భర్త శోభన్ బాబుతో పాటు 200 మంది తమ అనుచరులతో టిడిపిలో చేరారు. శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శోభన్ బాబు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయం కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. శ్రీకాళహస్తిలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా, చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయడమే తమ లక్ష్యమన్నారు. త్వరలో మరింత మందిని తెలుగుదేశం పార్టీలో చేరుస్తామని శోభన్ బాబు చెప్పారు. ఈయనకు తొట్టంబేడు మండలం పై మంచి పట్టు ఉంది ఆయన తొట్టంబేడు నుంచి నాయుడుపేట వెళ్లే ప్రధాన రహదారికి అనుకొని ఉన్న గ్రామాలలో మంచి ఆదరణ ఉన్న వ్యక్తి గ్రామంలో మంచి పేరున్న వ్యక్తి ఆయన. వైసీపీ నుండి వెళ్లడంతో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి భారీ షాక్ తగిలిందని ఆయా గ్రామాల ప్రజలు గుసగుసలాడుతున్నారు. టీడీపీలో చేరిన వారిలో సురేంద్ర, బాలాజీ, రామమూర్తి, రమేష్ నాయుడు, భార్గవ్, ప్రకాశ్, సుబ్రహ్మణ్యం నాయుడు, సుధాకర్, మనోహర్ నాయుడు, మునిరత్నం నాయుడు, పునీత్, నిరంజన్, హరినాయుడు, మురళీ నాయుడు, బాబునాయుడు, రాకేష్, చెంచయ్య, దాము, రాకేష్, చెంచయ్య ఉన్నారు.

లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ

పట్టాలు అందిస్తున్న తహశీల్దారు ఉషారాణి

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండలంలో జగనన్న కాలనీలలో ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను తహశీల్దారు ఉషారాణి పంపిణీ చేశారు. ఎంపిపి ఏవి బ్రహ్మానందరెడ్డి, జెడ్పిటిసి ఢిల్లీ భాను కుమార్ రెడ్డి, సింగల్ విండో ఛైర్మన్ చంద్రశేఖర రెడ్డి లతో కలసి మండలంలోని 10 పంచాయతీల్లో 360 మంది లబ్ధిదారులకు శనివారం ఇంటి పట్టాలు అందించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ అనుప్పల్లిలో 39, గంగిరెడ్డిపల్లిలో 29, కెకెవీ పురంలో 36, సి రామాపురంలో 70 మందికి పట్టాలు అందించామని తెలిపారు. సి కాలేపల్లిలో 27, నడవలూరులో 56, కమ్మపల్లిలో 21, కుప్పం బాదూరులో 15, నెన్నూరులో 54, నెత్త కుప్పంలో 13 మందికి పట్టాలు అందించి నట్లు వివరిం చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ మంజుల, వైసిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, సిద్దారెడ్డి, యశ్వంత్, భాస్కర్, వీఆర్వోలు బాబుఖాన్ నాగజ్యోతి, రేవతి, ఝాన్సీ పాల్గొన్నారు.

రైతులు ఆరుతడి పంటలు పండించాలి: డిపిఎం

ప్రజాశక్తి -రామచంద్రాపురం: రైతులు వేసవిని దృష్టిలో ఉంచుకొని వ్యాపార ఆరుతడి పంటలను పండించేందుకు మొగ్గు చూపాలని ప్రకృతి వ్యవసాయ శాఖ డిపిఎం షణ్ముగం కోరారు. ప్రకృతి వ్యవసాయ శాఖ రాష్ట్ర శాఖ సీనియర్ అధికారి, మోడల్ మండల టీం లీడర్ రాము మండలంలోని ఒడ్డు కాలువ, కుప్పం బాదూరు, పలు గ్రామాలలో రైతులు , కేడర్స్ సాగుచేసిన ఏటీఎం, ఏ గ్రేడ్ , సూర్య మండలంతో పాటు పలు రకాల పంటలను శనివారం క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న, సన్న కారు రైతుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా తమ శాఖ పనిచేస్తోందన్నారు. మోడల్ మండల టీం లీడర్ రాము రైతులు , కేడర్ల నుంచి పంటల సాగు విధానం, పంటలకు అయ్యే ఖర్చులు దిగుబడులపై ఆరా తీశారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతు లతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను ఆశించవచ్చన్నారు. రైతులు తమ పొలాలలో వివిధ రకాల మోడల్స్ సాగు చేయడం ద్వారా ఆర్థిక ఇబ్బందు లు ఉండవని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం పట్టాభి రెడ్డి, సిబ్బంది విమల, రంగయ్య, సుజాత, మేఘన, లాల మ్మ, ధనంజయ, రామయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE: TIRUPATI
I. A. No.226 of 2023
O. S. No. 273 of 2023
Between:
Lankipalli Venugopal ...Petitioner/Plaintiff
And:
Budarapu Sivakumari
...Respondent/Defendant
NOTICE TO THE RESPONDENT
Budarapu Sivakumari w/o Boda Venugopal, D/o Budarapu Venkata Subbaiah, residing at 123rd ward, D.No. 2/17, Aaula Maremma Street, K. Madhavaram Village, Saakaraju palli post, Vontimitta Mandal, YSR Kadapa District.
Please take notice that, the above petition filed by the petitioner for amend the plaint in the above suit and the matter is posted to 03-04-2024 for your appearance either in person or through your counsel at about 10-30 am in the above court. In the event of your absence, the matter will be decided exparte.
PALUGUDI SREENIVASULU NAIDU, B.L.,
ADVOCATE
TIRUPATI, Ph.No.94402 39158

IN THE COURT OF THE HONOURABLE IV Addl. JUNIOR CIVIL JUDGE (MOBILE COURT) : KADAPA
O.S.No. 1256/2022
Murthy Sai Ganesh.
...Plaintiff
Vs
Vallepu Ramanjulu.
...Defendant
NOTICE TO DEFENDANT
Vallepu Ramanjulu, S/o Not Known, 48 years, Hindu, Employee in S.V.University, Tirupathi, R/o D.No.23-8-80/501, 5th Floor, Anandani layam, Royal Nagar, Tirupati-517501, A.P.
పై దావా నెంబరులో వాది ప్రతివాది అయిన మీ పైన పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. అట్టి దావా వాయిదా 18.04.2024వ తేదీన ఉన్నది. పై దావాలో ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 18.04. 2024వ తేదీన పై కోర్టులో హాజరు అయి తెలుపుకోవలసినది. లేనంతట ఎక్స్‌పార్టీగా తీర్మాణించబడును.
వాయిదా తేది: 18.04.2024
//By Order of Court//
G.VIJAYA MARUTHI REDDY,
K. ANITHA
Advocates, Kadapa.

క్రైం న్యూస్

ఆర్టిసి బస్సును ఢీకొన్న లారీ

ముగ్గురికి స్వల్ప గాయాలు

లారీ ఢీకొనడంతో బస్సుఅద్దం పగిలిన దృశ్యం

ప్రజాశక్తి- చిట్టమూరు: ఆర్టిసి బస్సును లారీ ఢీకొన్న ప్రమా దంలో ముగ్గురు ప్రయాణి కులు స్వల్పంగా గాయపడిన సంఘటన మండలంలో శనివారం చోటు చేసు కుంది. మండల పరిధిలోని బయ్యా వారి కండ్రిగ రోడ్డు వద్ద నాయుడుపేట నుండి మల్లాం వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు ప్రయాణికులను దించేందుకు ఆగింది. వెనుకనే వేగంగా వచ్చిన లారీ బస్సు వెనుక భాగంలో ఢీకొంది. బస్సు అద్దాలు పగిలి వెనుక సీట్లలో కూర్చున్న ముగ్గురిపై పడటంతో స్వల్పం గా గాయపడ్డారు. గాయపడిన వారిని 108 సాయంతో పల్లాం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స్వల్ప గాయాలతో బయట పడడంతో పెను ప్రమాదం తప్పిందని బస్సులో ప్రయాణిస్తున్న 48 మంది ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న చిట్టమూరు ఎస్ఐ టి బలరామయ్య లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కార్యకర్తలకు అండ: పులివర్తి వినీల్

ప్రజాశక్తి -చిన్నగొట్టిగల్లు: కార్యకర్తలు భయపడకుండా వుండాలని తాను అండగా వుంటానని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ భరోసా ఇచ్చారు. స్థానిక జంగావాండ్లపల్లిలో రెండు రోజుల క్రితం టిడిపి నాయకులు జెడి బాలాజీ, ప్రవీణ్ కుమార్ రెడ్డిలపై వైసీపీ కార్యకర్తలు దాడికి పాల్పడి వారి బైక్ను తగలబెట్టిన సంగతి తెలిసిందే. సమాచారం అందుకున్న పులివర్తి వినీల్ అక్కడికి స్థలానికి చేరుకుని ఘటనను తీవ్రంగా ఖండించారు. కార్యకర్తలు భయపడ వద్దని, అండగా వుంటానని హామీ ఇచ్చారు. శనివారం కొత్త బైక్ ను కొనుగోలు చేసి పులివర్తి వినీల్ టిడిపి నేత ప్రవీణ్ రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బెల్లంకొండ మురళి, నాయకులు ఆర్వి రమణా రెడ్డి, నాగిరెడ్డి , మునస్వామి నాయుడు, చంద్రా మోహన్ రెడ్డి, వెంకీ, సర్పంచ్ చంద్ర, పేపర్ బాయ్ కృష్ణ, జెడి బాలాజీ పాల్గొన్నారు.

కష్ట పడిన వారికి తగిన గుర్తింపు: మేరిగ మురళీధర్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : వైసిపిలో కష్టపడిన వారికి తగిన గుర్తింపు వుంటుందని అందుకు తనను గూడూరు నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించడమే నిదర్శనమని మేరిగ మురళీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. వైసిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీకి కష్టపడి పనిచేసిన వారందరికీ తగిన గుర్తింపు ఉంటుందనడానికి మేరిగ మురళీధర్ నిదర్శనమన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో జగన్మోహన్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో మురళీధర్ విజయవానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గురవయ్య, నాయకులు నారాయణరెడ్డి సునీల్ రెడ్డి ,సుభాన్, గోవర్దన్, కృష్ణ ప్రసాద్ రెడ్డి, గఫూర్ పాల్గొన్నారు.

రా కురుగొండ్ల

బాలాయపల్లి : వెందోటి కుటుంబం ఆధ్వర్యంలో వైసిపి వెంకటగిరి శాసనసభ అభ్యర్థిగా నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ని ప్రకటించిన సందర్భంగా సభ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. వెంకటగిరి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వెందోటి మధు సుమన్ రెడ్డి మాట్లాడుతూ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని గెలిపించేందుకు అందరం పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి మహిళా అధికార ప్రతినిధి రావి దేవికా చౌదరి, పిఎసిఎస్ అధ్యక్షులు పల్లంటి రాంబాబు, వైసిపి నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, కాటూరి ప్రసాద్ రెడ్డి, సర్వేపల్లి సురేష్, వెందోటి. హరికృష్ణారెడ్డి, మద్దూరు. వెంకటేశ్వర్లు, లోక్ నాయుడు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం: జడ్జి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ చేసుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా చేసుకుని సత్వర పరిష్కారం పొందవచ్చని గూడూరు ఏడవ అదనపు జిల్లా జడ్జి పర్వీన్ సుల్తానా బేగం పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో జాతీయ మెగా లోక్ అదాలత్ శనివారం నిర్వహించారు. పలుకేసుల కక్షిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడవ అదనపు జిల్లా జడ్జి పర్వీన్ సుల్తానా బేగం మాట్లాడుతూ చిన్న చిన్న గొడవలతో నమోదు చేసుకున్న కేసులు సంవత్సరాల తరబడి కోర్టు చుట్టూ తిరగడం వల్ల డబ్బు, సమయం వృథా అయిపోతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ చేసుకోవడం వల్ల ఇరు వర్గాలు మనశ్శాంతిగా జీవించవచ్చని సూచించారు. ఈ సమావేశంలో సబ్ జడ్జిలు, లాయరు, కక్షిదారులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : పంతాలకు పట్టింపులకు పోకుండా సమయాన్ని వృథా చేసుకోకుండా లోక్ అదాలత్లో కేసులు రాజీ చేసుకోవాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జ్ రాఘవేంద్ర పేర్కొన్నారు. శనివారం పుత్తూరు కోర్టు ఆవరణలో జాతీయ లోక్అదాలత్ సమావేశం నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి జానకి మాట్లాడుతూ మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే కక్ష దారులు మెట్టు దిగి రాజీ చేసుకోవాలని. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు. మురుగేషన్ రెడ్డి, మోడీ సంజీవి, కే పురుషోత్తం, న్యాయవాదులు, కక్షి దారులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 338 మంది ఎంపిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ ఫెస్ట్ లో 338 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. డిగ్రీ కళాశాలలో జేకేసి, ఏపీ ఎస్ఎస్డిసి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 477 పాల్గొనగా 338 విద్యార్థు లకు సంబంధిత కంపెనీ ధ్రువీకరణ పత్రాలు అందించాయన్నారు. జాబ్ మేళాలో 25 కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిని అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్వేణుగోపాల్, సత్యవేడు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు సురేష్కుమార్, పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జేకేసి సమన్వయకర్త సంధ్య ఆదూరి, పుత్తూరు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరయ్య, కోటేశ్వర య్య, ప్లేస్మెంట్ ఆఫీసర్ సురేష్ బాబు, డాక్టర్ సుజనా, దీనదయల్, లత, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడము ఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఖాళీ స్థలాన్ని మంగళపూడి గురుశేఖర్ సాయి తండ్రి గురుమూర్తి, తూర్పు వీది, గూడూరు, తిరుపతి జిల్లా వాసి 1. 10 శైలజ, W/O దనుంజయ, నాయుడుపేట, తిరుపతి జిల్లా, 2, కందనగోల్ల లతా మాలిని W/O రాంబాబు. నెహ్రూ నగర్, గూడూరు 3. పగడాల శ్రీ పావని W/O రవీంద్ర రెడ్డి తిరుపతి. 4. కంచి విజయ శ్రీ W/O ధన శేఖర్, నెల్లూరు గార్ల వద్ద నుండి విక్రయ అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేయుచున్నాడు. సదరు షెడ్యూల్ దాఖలా ఆస్తిని కొనుగోలు చేయుటకు బ్యాంకు అఫ్ ఇండియా, గూడూరు బ్రాంచ్ వారు మంగళపూడి గురుశేఖర్ సాయి తండ్రి గురుమూర్తి, తూర్పు వీధి, గూడూరు తిరుపతి జిల్లా వారికి లోన్ మంజూరు చేయుచున్నారు. ఇందు విషయమై ఎవ్వరికేని ఏవిధమైనటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల సదరు బ్యాంకు అఫ్ ఇండియా. గూడూరు బ్రాంచ్ మేనేజర్ వారికీ గాని, లేదా నాకు గాని ఈ నోటీసు వేసిన ఏడు రోజుల లోపల తెలియజేయవలసింది. ఏడు రోజులు దాటినా పిదప వచ్చిన ఆక్షేపణలు పరిగణన లోనికి తీసుకోబడవు.
షెడ్యూల్
తిరుపతి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా- గూడూరు సబ్ రిజిస్ట్రారులో చేరిన, గూడూరు మండలం గూడూరు మున్సిపాలిటీ ఏరియా- తూర్పు గూడూరులోని సర్వే నెం 57714 వార్డు నెం.6, డోర్ నెం.6-76, 6-76/1, 76-2 - 16 అంకణములు లేక 128 చ.గ. ఖాళీ స్థలము నకు హద్దులు:
తూర్పు : వీది, దక్షిణము: A.V. నాగేంద్ర వర ప్రసాద్ స్థలము, పడమర: మునిసిపల్ సిమెంట్ రోడ్, ఉత్తరము: మునిసిపల్ సిమెంట్ రోడ్, ఈ హద్దులలోపల 16 అంకణములు లేక 128 చ.గ, ఖాళీ స్థలము, ఇందుకు సంబంధించిన యావత్తు విశిష్ట వస్తువులతో సహా.
డి.వెంకటేశ్వరరావు,
న్యాయవాది, గూడూరు